# ఆ ర వ మ హా న గ ర ం

మహానగరం అంటే సిటీజనాభాను బట్టి, ప్రాముఖ్యతమ
బట్టి, ఆనగరంలోని పరిశ్రమలను బట్టి సంస్కృతీ చదువును
బట్టి భౌగోళికంగా దాని చోటు, వాతావరణం అన్నీ మాసి సిటీ
అంటారు. మనకు కల్కటా దీని మొదటిపేరు కాళీఘట్టము.
తెల్లవారు జహంగీర్ చక్రవర్తి కాలంలోనే మనదేశానికి వచ్చా
రని ప్రతీతి ఎలావందనం చేయాలి నేదీ్ప దర్బార్ కి వచ్చారని
చిత్రాలున్నాయి, ఔరంగ్ జేబ్ చివరి కాలంలోనే మొగలాయీ
సామ్రాజ్యం విచ్ఛిన్నం కావటం జరిగింది. తరువాతి వారు
నామకః పాలకుడు, వ్యాపారం చేసుకుంటాము కోటకట్టు కోటా
నికి అనుమతి యివ్వమంటేలభించలేదుట. అధికారులకి బాగా
లంచాలు పెట్టి చోటు సంపాయించి ఫోర్ట్ సెంట్ జార్జ్ కోట
కట్టారు తెల్లవారు, చివరికి కల్కటా అయింది. అరవై లక్షల
జనాభా ఓడరేవు, చాలా సంస్కృతులు, యూనివర్సిటీ, గంగా
నదీ ముఖద్వారం. రకరకాల జాతులు చిత్రపరిశ్రమ తక్కిన
వాటివల్లా సిటీ అన్నారు, విమానాశ్రయలు ఓడరేవూ వున్నాయి

ఢిల్లీ మొదటి నించీ యెర్రకోటతో, దేశానికి మధ్యగా
వుండి, ఓడరేవు లేకపోయినా, విమానాశ్రయం, విశ్వకళా
పరిషత్తు పేరుపొందినవైద్యశాలలతో యెక్కువ హంగులే
వున్నాయి. అన్ని మతాలు జాతులూవున్నాయి. వాయుయాన
జంక్షన్ నాగరికులు, అనాగరికులూ వున్నారు, ముంబాయి.
ముంబాయి ముంబాదేవి పేర వెలిసి పేర్గాంచి విస్తరించిన
మహానగరం ప్రెసిడెన్సీ అయింది. ఓడరేవు విమానాశ్రయం
వ్యాపారకేంద్రం పయొనీర్స్ అయిన పార్సీలు చిత్రపరిశ్రమ
మొదప్రైౘాయ. ఓడవ్యాపారం ఓడనిర్మాణం, ప్రసిద్ధికెక్కిన
వైద్యశాలలు, విశ్వకళాపరిషత్తు, మతాలు, రాజకీయ పార్టీలు.

సోషల్ వర్క్ చేసినవారు, దేశరక్షణకు కావాల్సిన, నేవీ ఎయిర్ ఫోర్సు సైనికస్థావరం, వున్నాయి. నాగరకులూ వున్నారు, భిన్న జాతులు, మతాలు, సంస్కృతులున్నాయి. ఇదికూడ వాయుయాన జంక్షన్. పెక్కుభాషలు మాట్లాడే వారున్నారు. జనసమ్మర్దం గల నగరం. చెన్నపట్టణంలేదా. చెన్నై చెన్నయప్ప అనే ఆయనద్వారా. పచ్చయప్ప కళాశాల అని వుండేది. అలాగే యీపేరు పేరుకి తమిళ దేశమేగానీ, తెల్లవారి పరిభావంతో, ఓడరేవూ, యిది కృత్రిమరేవు అంటారు, విమానాశ్రయం విశ్వకళాపరిషత్తు, చిత్రపరిశ్రమ పెద్దది. వైద్యకళాశాలలతో యిదికూడ ఆకాశయాన జంక్షన్ కావటంవల్ల త్వరగానే మహానగరమైంది.

తెల్లవారు వ్యాపారం వృద్ధిచేసుకుంటూ దేశీయుల తెలివి తక్కువను వాడుకుంటూ తూర్పు ప్రాంతంలో నూలువిల్లు టౌ లని అంటే టెక్స్టైల్ ఫ్యాక్టరీ పెట్టాలని చూసు స్నేహంగావుంటు న్నారు మచిలీపట్నంలో ఫ్యాక్టరీ స్థాపించాలని చూశారు. ఆర్మగం అని మరోవూరు పులికాట్ అనే వూరికి సమీపాన అయిదుకిలోమీటర్ల దూరానవున్నది, కాని అవి అంతలాభసాటిగా కనబడలేదు, అటువంటి సమయంలో చంద్రగిరి రాజావారి గవర్నరు దామెర్ల వెంకటాద్రిని కలుసుకుని తమ ఆశయం చెప్పుకున్నారు వెంకటాద్రి ఆయన అన్నగారు అయ్యప్ప బాగా ఆలోచించి మంచి ఉద్యోగావకాశాలు ప్రజలకు అందుతాయని సాయం చేస్తామన్నారు మద్రాసపట్నమే అనేవూరు చూపించారు. అన్నదమ్ములిద్దరూ శ్రీకాళహస్తిలో వుండేవారు. పదహారు వందల ముప్పైతొమ్మిదిలో బ్రిటిష్‌వారు మచిలీపట్నంలో ఏజెంటును

యేర్పాటు చేశారు. అన్నదమ్ముల తండ్రి చెన్నయప్ప ఒప్పందం వ్రాసుకుని చంద్రగిరి రాజావారి అనుమతితో మద్రాసుపట్నంలో ఫోర్ట్ సెంట్ జార్జ్ కట్టారు.

అక్కడి కొచ్చి పనుల్లో చేరి స్థిరపడిన ప్రజలు ఆపట్నాన్ని వెంకటాద్రి తండ్రిపేర చెన్నపట్నం అనిపిలిచేవారు బ్రిటిష్ వారికది సులభంగా లేక మద్రాస్ మెడ్రాస్ అని పిలిచేవారు, ఇలా రెండుపేర్లతో పిలువబడుతూ చెన్నై త్వరితగతిని పురోగమించి విస్తరించి మహానగరానికి కావాల్సిన హంగులన్నీ జనాభా, సంస్కృతులు వ్యాపారం, భవనాలూ, హోటలూ, అన్నీ పొందింది, బెంగుళూరు కర్నాటకలో పెద్దనగరం. పూల తోటలకు రకరకాల కూరలకు, ప్రసిద్ధికెక్కిట మేధావులు గొప్ప వాళ్ళు అక్కడికెళ్ళి స్థిరపడేందుకు స్థలాలు కూడ లభించాయి, వాతావరణం బాగుంటుంది. రోరిచ్ ఆయన భార్యదేవికారాణీ వెళ్ళి అక్కడ స్థలం కొనుక్కొని స్థిరపడ్డారు, ఆయనేమో గొప్ప చిత్రకారుడు, ఆమె పేరుపడిన సినీతార ఆయన పెయింటింగ్స్ యొమ్యూజియం వున్నది మరోగొప్ప తార వహీదా వెళ్ళి అక్కడ స్థిరపడింది. పిల్లలకోసం సిరియల్స్ (పొద్దున యివ్వాల్సిన ఆహారమన్నమాట) తయారు చేసి వ్యాపారం చేస్తున్నది. మరో కామె ఒడిస్సీ నృత్యనర్తకి ప్రతిమాబేడి నృత్యగ్రామ్ అని స్థాపించి గురుకులంలాగా నడుపుతూ ఒడిస్సీ నాట్యం నేర్పుతూ పేరు తెస్తున్నది. ఫిల్మ్ పరిశ్రమ, వ్యాపార కేంద్రం, విమానాశ్రయం నగరానికి పేరు తెచ్చిన బాడ్మింటన్ ఆటగాడు ప్రకాష్ పడుకొనే, నటుడూ గాయకుడూ అయి పేరుపొందిన రాజ్ కుమార్ వున్నారు, తెలుగువాళ్ళూ వున్నారు.

హైదరాబాద్. దీనినే భాగ్యనగరం అంటారు చాలా భాషలు మాట్లాడేవారూ, చాలా పోలికలు, సంస్కృతులూ గల వారూ వున్నారు. విమానాశ్రియం, ద్రాక్షతోటలూ, పిల్మ్ పరిశ్రిమా, విశ్వకళా పరిషత్తు వైద్యాలయాలు, పరిశోధనా కేంద్రాలు, ఓపెన్‌యూనివర్సిటీ చాలా వున్నాయి. మహానగరంతో కలిసి జంటనగరాలని పేరుమోసింది, మాది విశాఖ పట్టణమ్. మహానగరం కాబోతూ గబగబా విస్తరిస్తూ జవాభా పెంచుకుంటున్నది. దీనిని బ్రిటిష్‌వారు వాల్తేర్, అని పిలిచారు రెండు రైల్వేస్టేషన్నున్నాయి వాల్తేర్ విశాఖపట్నం ముఖ్యంగా దీనిగొప్పతనం సహజ ఓడరేవుండటం కొండలు వల్ల హార్బర్ సహజంగా యేర్పడింది. విమానాశ్రయం విశ్వకళాపరిషత్తూ, పందొమ్మిది వందల ఇరవై ఆరులోస్థాపింపబడింది అనేక విభాగాలతో విస్తరించి పరిశోధనకు అనువుగా వున్నది, ఇండస్ట్రియల్‌యెస్టేట్, బాటిలింగ్ ఇండస్ట్రీమోపెర్ టైల్స్ వ్యాపారం, స్టీల్‌ప్లాంట్‌కై దోహదం చేసి శ్రమించిన వ్యాపారం రాజకీయ శేముషీదురంధరుడు తెన్నేటి విశ్వనాథం యీనగరంలోనే వుండేవారు, జింక్‌ప్లాంట్, హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్, సిమెంట్ పరిశ్రిమ చిన్న తరహాలో చేస్తున్నారు. భారత్‌హెవీప్లేట్స్ కార్పొరేషన్, హార్బర్, ముడి యినుమూ, బొగ్గు రవాణాకోసం, కన్వేయర్‌బెల్ట్ వున్నది. షిప్‌బిల్డింగ్ సాఫ్ట్‌డ్రింక్స్ పరిశ్రిమా ఐస్ పరిశ్రమ, గొట్టపు బావులూ, ఆకాశహర్మ్యాలూ, లైట్ హౌస్, డాల్ఫిన్స్‌నోస్, ఔటర్‌హార్బర్ చేరాయి, రాత్రిలందు బీచీపెంబడినడుస్తూ షైరు వెళ్తే ఒక్కోసారి పన్నెండు ఓడలదాకా దీపాలతో కళకళలాడుతూ భవనాలలాగా కనిపిస్తాయికన్నుల పండుగా. అడపాదడపా యుద్ధనౌకా, పెద్దవ్యాపారనౌకా దర్శనమిస్తాయి.

నేవల్‌బేస్ వున్నది. నేవీమేలా పెడతారు జలాంతర్గామివస్తుంది. ప్రజలు చూడడానికి అనుమతిస్తారు. హెలికాప్టర్ విన్యాసాలు చూపుతారు నేవీడే జరిపి,గవర్నరుగారు సైనికవందనం తీసుకోటం రామకృష్ణా బీచ్ మీద చూడచ్చు. సింధియా, ఫెర్రి చూచిరావచ్చు. వికిగ్ హోటల్, డాల్ఫిన్‌హోటల్ మేఘాలయా దసపల్లా వంటి పెద్దహోటల్స్‌లో పూలతోటలూ పార్కింగ్ స్థలం కాక షాపింగ్ కాంప్లెక్స్ వుంటుంది. ముత్యాలనగలు, తాళాలు, రాళ్లనగలూ, ఇంటీరియర్‌డెకరేషన్‌కి కావాల్సినవీ, చేతి పంచీలా అన్నీ అమ్ముతారు. ఇవికాక ఎ, సి వున్న రెస్టారెంట్స్. ఆహ్వానిస్తాయి. ఫాస్ట్‌ఫుడ్ రెస్టారెంట్స్, కాబారే నాట్యం యేర్పాటు చేసే అప్సరాహోటలున్నది. ఫోటో ప్రదర్శన చేతిపనుల ప్రదర్శన, నాట్యప్రదర్శన, పెళ్ళిళ్ళకు, విందు యివ్వటానికి వీలున్నది. సంగీతకచేరీలు జరుపుకోవచ్చు.

కళాభారతి. సంగీత నాట్య అకాడమీ వున్నాయి. సాహితీ సంస్థలున్నాయి, గొప్పసాహితీ వేత్తలనూ, రిసెర్చ్‌స్కాలర్స్‌ను పిలిపించి సన్మానిస్తారు.

పేరుమోసిన, బాగా విస్తరించి మోడరన్ ఎక్విప్ మెంట్సున్న కింగ్‌జార్జ్‌హాస్పటల్, వైద్యకళాశాలా, నర్స్‌ట్రైనింగ్, కాన్వెంట్‌లోనర్స్ ట్రైనింగ్, వికలాంగులకి ప్రత్యేక హాస్పటల్లో అంగాలమరుస్తారు, మానసికవ్యాధులు కుదిర్చేవైద్యాలయం నర్సింగ్‌హోమ్స్ క్లినిక్స్, ఎటుజడ్, ఇరవైనాలుగ్గంటలూ మందులమ్మే మెడికల్‌హాల్స్ కొల్లలుగావున్నాయి. అంటువ్యాధుల వైద్యాలయం దూరంగా యేర్పాటుచేశారు ఐ హాస్పటల్. ప్రైవేట్‌హాస్పటల్సూ వున్నాయి. సి డి అర్,

సెవెన్‌హిల్స్‌హాస్పటల్, విదేశాలనించి తిరిగివచ్చిన భారతీయ వైద్యులుగూడా వైద్యంచేస్తూ పురజనులకు సాయపడుతున్నారు. ఓపెన్‌హార్ట్‌సర్జరి గూడా వచ్చేసింది. ఉద్యోగాలు చేసే వైద్యులుగూడా విరామసమయంలో వైద్యం అందిచ్చేందుకు వీలుగా కొందరు యిళ్లు కట్టి వీళ్లుచూపుతున్నారు ఘోషాహాస్పటల్ ప్రత్యేకించి స్త్రీలకే ఉపయోగపడేట్టుచేశారు. సిటీగనకనే సిటీ బస్సులున్నాయి. విశాఖ ఏరియాలోని పూళ్లకూ నడుస్తున్నాయి. వర్కింగ్‌వుమన్‌కోసం ప్రత్యేక బస్సులున్నాయి స్టూడెంట్సుకి పాసులు యిస్తారు, ఆటోరిక్షా, సైకిల్ రిక్షా, యెద్దుబండి, లాగుడుబండి, రెండెడ్ల బళ్లున్నాయి.

మున్సిపల్‌స్టేడియం, పోలీస్‌స్టేడియం, వుడాపార్క్ డైమండ్‌పార్క్, వాసవీకళ్యాణ మంటపం, పద్మావతి కళ్యాణ మంటపం, అసెంబ్లీహాల్, స్నాతకోపన్యాసం వినేభవనం టియులైన్ సభాహాల్ వంటివి పురజనులు మీటింగులకు, సదస్సులకు పనికి వస్తాయి. ప్రహ్లాదప్రార్థనా మందిరం, వెంకటేశ్వరా ప్రేయర్‌హాల్‌చాలా పెద్దవి సౌకర్యంగా వుంటాయి,

యాగాలుచేస్తారు, రామకృష్ణా మిషన్, చిన్మయామిషన్లున్నాయి. అరవిందసొసైటీ వున్నది.

రోడ్లు వెడల్పుచేస్తున్నారు నగరానికి కార్పొరేషనున్నది, నగరనిర్మాణ సంస్థవారు కైలాష్‌గిరిని టూరిజమ్‌కి అనువుగా ఆకర్షవంతంగా చేశారు. అరసవిల్లి, శ్రీకూర్మం అన్నవరం, సింహాచలం యాత్రాస్థలాలైతే అక్కడాసౌకర్యం కలిగించారు.

వుడాపార్కు చాలా పెద్దది చాలా చెట్లుమొక్కలు పిల్లల కోసం రోలర్ స్కేటింగ్ పోటీలు జరిపేందుకు గుట్టమీద అందం గా గుండ్రని ఆటస్థలం మధ్యలోపూలతోట అరేంజ్ చేశారు. తర్ఫీదిచ్చేవాడుంటాడు. పిల్లలు చక్రాలమీద సిమెంట్ చప్టా మీద తిరుగుతుంటే నిలబడి చూస్తారు జనులు, పిల్లల్ని పోటీలకి పంపుతారు.

ఉడాకి సంబంధించినవే రంగు నీళ్లుచిమ్మే ఫౌంటెన్ వాత్తేరు కూడవిలోపెట్టారు. అప్పుఘర్ వున్నది

వర్తకవాణిజ్యాలు కాక మహానగరానికుండే మరోహంగు ఫుట్‌పాత్ బిజినెస్, గొప్పపేరుగాంచిన న్యూయార్కుసిటీ సందుగొందులో, బళ్లమీద చిరుతిండి తయారు చేస్తూవేడివేడిగా అందిచటం కంటబడుతుంది మొక్కజొన్నపొత్తులు కాల్చి యిస్తారు, ఉప్పు వేసి వుడకబెట్టి వెన్నరాసియిస్తారు. కిక్కిరిసి పోయిన భవనాలతోపాటుకు గ్రామంలో వుండేయిళ్లూ వుం టాయి. అలాగే విశాఖనగరం లోనూ పోలీస్‌స్టేడియం వేపు, కంట్రోల్‌రూమ్ వేపూ, సెంట్రల్‌జైలు వేపు దుస్తులూ బెల్టులూ వ్యాపారంచేస్తూ ఉన్నిదుస్తులూ అమ్ముతూ, భూటాన్, జలం ధర్ సిక్కింకు నించి శరణార్థులు, పురజనులు గూడా బిజినెస్ చేస్తారు. యెయిర్‌పోర్టు కి వెళ్లేదోవలో కొండలమీదకి పాకిపో తున్న పాకలు, యిళ్లూ కంటబడతాయి కాబూలీవాలాలూ, హిమాలయపుత్రులు, వుండుండి ఆఫ్రికన్స్ దర్శనమిస్తారు మార్కెట్లో తెల్లజాతి భామినులూ దర్శనమిస్తారు. జనాభాతో పాటు, వ్యాపారమూ పెరుగుతుంటే, వాహనాలసంఖ్య పెరిగి పోయింది మారుతీడీలక్సీ, అంబాసిడర్, జీప్. వాన్, ట్రక్,లారీ

స్కూటర్, మోటర్ సైకిల్, బై సికిల్ సుజుకి, లూనా, మోపెడ్, లతో సంఖ్య పెరిగింది. ఇపుడు స్త్రీలు గూడా వాహనాలు నడుపుతూ కనిపిస్తారు. స్త్రీ కంటక్టర్లూ, స్త్రీ పోలీసులూ కనిపిస్తారు.

తోపుడు బళ్లమీద స్వీట్ హాట్, ఛిట్ ఫాట్ షాపులు వీధీ వెంబడి, పాన్ షాపులు చికెన్ సెంటర్లు, ఫ్రైడ్ ఫిష్ ఐస్ క్రీమ్, డాలప్స్ అందుతాయి.

బేకరీలు ఫోటోసెంటర్లు పోలారాయిడ్ చిత్రం తీసిచ్చే వారు పెన్సిల్ స్కెచ్, పెయింటర్స్ వాల్ పోస్టర్ యిచ్చేవారు న్నారు.

కురపాం మార్కెట్ పాతది, వల్లభాయ్ పటేల్ మార్కెట్ లేదా పూర్ణామార్కెట్ పేరుగాంచాయి. ఇవిగాక చాలాచోట్ల కూరల అంగడులు పెట్టి చిన్న సైజు వ్యాపారం చేస్తూ పురజను లకు కూరలూ పండ్లూ తోరేపుడు బళ్లమీ అందిస్తూ పాల ప్యాకెట్స్ గూడా అమ్ముతారు. సూపర్ బజార్, సూపర్ కేక్ మార్కెట్ నూతనపద్దతుల మీదనడుస్తున్నాయి. నగల వెండి, బంగారు, గోల్డ్ కవరింగ్ ఫాన్సీనగలషాపులున్నాయి ఫోటో ప్రింటున్న, కలర్ లాబ్, బ్యూటీ పార్లర్, డ్రై క్లీనిగ్ మిల్క్ బార్ వైన్ షాపులు, పిండిమిల్లులు, బార్బర్ షాపులు ఆటవస్తువులమ్మే షాప్, టాయ్ సెంటర్, వీడియో లైబ్రరీ టీన్ లైబ్రరీ, రకరకాల దినప్రతికలు వారపత్రికలు అమ్ముతారు, ఇళ్లకి సరఫరా చేస్తారు, మొబైల్ మినీ సూపర్ బజార్ అని వాన్ లో వస్తుంది.

ఆకాశవాణీకేంద్రం, దూరదర్శన కేంద్రం టెలికల స్టేషన్, పవర్ స్టేషన్ వున్నాయి టూరిజం వృద్ధి అవుతూ కైలాష్ గిరిమీద పన్నెండులక్షల వ్యయంతో, వుద్యానవనం, వూయల,

కామాణ దీపాలు వెలగగానే విశాఖ అంతా కనబడతాయి అంత పెద్దవి నిర్మించారు, షూటింగ్‌కి చిత్రనిర్మాతలు నటీనటులూ యెక్విప్‌మెంట్సూ వస్తాయి, డాల్ఫిన్స్‌నోస్ వేపునించి, సీవ్యూ హోటల్, పార్క్‌హోటల్ వరకు సుందర దృశ్యాలున్నాయి, రామకృష్ణామిషన్, కాళీమాత గుడి శివునిగుడి, పాండురంగ లేదా విఠోబా ఆలయం కాటేజ్స్ క్వార్టర్స్, మత్స్యకేంద్రం, పిల్లలకోసం జంతువులను విమానాన్ని బొమ్మల్లాగా చేసి వుంచారు, కైలాష్‌గిరిమీదా, శివపార్వతీల విగ్రహాలుకాక, తాబేలు మొసలి, నత్తబొమ్మలు పెద్దవి వినోదమిచ్చేట్టు చేసిపెట్టారు. కైలాష్‌గిరిమీద నిలబడి చాలా సుందర దృశ్యాలు వీడియో ఫిల్మ్ తీయచ్చు. ఈనాడు దినపత్రిక ఆఫీసు, ఆంధ్రజ్యోతి బ్రాంచీవున్నాయి,

కోచింగ్‌సెంటర్స్, టైప్‌ఇన్‌స్టిట్యూట్స్, అనుబంధ కళాశాలలు, క్లబ్బులు, కంప్యూటర్ అకాడమీ, కంప్యూటర్‌సైన్సెస్ నేర్పే స్కూల్స్ మార్షల్ ఆర్ట్స్ నేర్పే సెంటర్స్, నాట్యరవళి అనేపేల్ డాన్స్ నేర్పేవీ వున్నాయి,

ప్రభుత్వపాలకేంద్రం శీతలకేంద్రం కాక పోటీపడుతూ సిటీ మిల్క్ విజయ మిల్క్‌ప్యాకెట్లు నేయిప్యాకెట్లు, దొరుకుతాయి. కలకలలాడే రైల్వేస్టేషన్లోగూడా మజ్జిగ, నెయ్యి, పాలు ప్యాకెట్స్‌లభిస్తాయి,

పదకొండు అంతస్తుల, జీవితభీమాసంస్థ ఆఫీస్‌బిల్డింగ్, యల్లైసి స్టాఫ్‌కోసం క్వార్టర్స్ కట్టారు.

స్తంభాలమీద అంతస్తుల భవనాలు, వన్‌బెడ్‌రూమ్, రెండు, మూడు గదుల అపార్ట్‌మెంట్సు ఆకర్షిస్తుంటే కింద

షట్టర్స్ అమర్చి వ్యాపారం నడుస్తుంది. మిల్క్ ఫుడ్స్, కిరాణా, రైస్, ఎలక్ట్రికల్స్, శక్తిగాస్, ప్లాస్టిక్‌సామానులు, ఫర్నిచర్, టైయిలర్ బాంగిల్స్ షాప్ ఫాన్సీ గూడ్స్, యేదైనారన్ చేసుకోవచ్చు యేడికల్‌హాల్ కాంటీన్, ఐస్‌క్రీమ్ పార్లర్, కళ్లద్దాల షాపు, డెంటిస్ట్రీ, రెడిమేడ్ షాపు రెస్టారెంటు, టీస్టాల్, పుస్తకాల షాపు పెట్టుకుంటారు,

విదేశాలంచి మన అంధ్రాడాక్టర్స్ వచ్చేస్తున్నారు. శస్త్రచికిత్స, దంతవైద్య, ప్రసూతివైద్యం, చివరికి ఓపెన్ హార్ట్ సర్జరీ, బైపాస్‌సర్జరీ, కంటిమెల్లనయంచేయుట, మార్పిడీ నత్తినయం చేయూట. వీరికి సిడి ఆర్ హాస్పటల్ సెవెన్‌హిల్స్ హాస్పటల్లో గూడా వీరికి కొంతటైమ్ కేటాయిస్తారు. అమెరికన్ నర్సింగ్‌హోమ్. శిశువిహారే నిర్మలహృదయ్, బేబీకేర్‌సెంటర్లున్నాయి. చిన్నపిల్లలకోసం ప్రైవేట్ స్కూలున్నాయీ.

నాగరికులూ, అన్నాగరికులూ బిజినెస్‌చేస్తూ కనిపిస్తారు తావళాలూ. కాటికడబ్బీలు, చిలజలు, స్టప్‌బర్డ్స్ దువ్వెనలూ సూదులూ అమ్ముతూ నేలమీదేవ్యాపారం లంవగాలు యాలకులు గసగసాలు, దాల్చినచెక్క, జాజికాయ జాపత్రి, సోపు, మిరియాలు జీరాఅమ్ముతూ పూర్ణామార్కెట్‌లోనూ, రాజవీధి పక్కనాగూడా కనిపిస్తారు.

ఆకాశహర్మ్యలకి లిఫ్ట్‌పెడ్తున్నారు. బోర్‌వెల్ తప్పనిసరి, ఇంటర్నేషల్ హోటల్స్ బాగానే వడుస్తున్నాయి ఫైవ్‌స్టార్, సెవెన్‌సార్ లగ్జరి హోటల్సున్నాయి.

మతసంబంధమైన యాగాలు చేసుకునే పహ్లాదప్రార్థనా మందిరం. శంకరమఠం: వున్నాయి.

శైవవైష్ణవ దేవాలయాలు. థియేటర్లూ,మిషన్లూ చర్చిచు మసీదులున్నాయి.

ఇవిగాక వస్తు ప్రదర్శన, నగల ప్రదర్శన సర్కస్ ప్రద ర్శన పుస్తకప్రదర్శన, వస్త్రప్రదర్శన, బాలలకోసం చిత్రప్రద ర్శన, పెట్టి పురజనుల నాకర్షిస్తారు. నేనీబాండ్ వినిపిస్తారు.

సాహితీ సదస్సులూ జరుపుకుంటారు,

విశాఖపట్నం మహానగరమే అనటం పబబే,

-(-)-